RNI NO.APTELU/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 11 । జూన్ । 2026

కార్పొరేషన్ పాల్వంచ పరిధిలో సమస్యలు పరిష్కరించాలి

నాయకులు వనమా రాఘవ, కిలారు నాగేశ్వరరావు, కనగాలభారీ ప్రదర్శన నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు



కొత్తగూడెం/ పాల్వంచ, జూన్ 10 (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచలొగల ప్రజా సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి, మున్సిపల్ ఆఫీస్ ను ముట్టడించడం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పాల్వంచ కార్పొరేషన్ సమస్యలపై వనమా రాఘవేంద రావు,కిలారునాగేశ్వరరావు,కనగాల బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన మహా ధర్నా కార్యక్రమం జరిగింది. ప్రధానంగా పట్టణంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, శానిటైసింగ్, ఇతర ప్రధాన సమస్యలే లక్ష్యంగా కొనసాగిన ధర్నా మున్సిపల్ ఆఫీస్ ను ముట్టడించారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు మాట్లాడుతూ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరిగిందన్నారు. కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం శోచనీయమని సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.ప్రజా పాలనలో ప్రజా సమస్యలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వమని పార్టీ నాయకులు కనగాల బాలకృష్ణ విమర్శించారు. ఇందులో భాగంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయల్దేరి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తూ నినాదాలు చేస్తూ మున్సిపాలిటీ ఆఫీస్ వద్దకు చేరుకొని బైఠాయించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి, పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అనే నినాదంతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ప్రజలను ప్రజా సమస్యలను తుంగలోకి తొక్కి కనీస వసతులు కల్పించలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. గతంలో కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీగా ఉన్నప్పుడు, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి, రాష్ట్రంలో ఉన్నటువంటి పట్టణ గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా శరవేగంగా అభివృద్ధి చేశారని వివరించారు. అంతేగాక తాగునీరు, 24 గంటల కరెంటు సరఫరా, చేశారని గుర్తు చేశారు. ఇంకా వివిధ ప్రజా సమస్యలను ఇక్కడ అధికారులను, అప్రమత్తం చేసి, తక్షణమే పరిష్కరించే వారిని అన్నారు, అంతేకాకుండా మరి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగూడెం నియోజకవర్గంలో ఆనాడు శాసనసభ్యులుగా ఉన్నటువంటి వనమా వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రజలకు కనీస వసతులను కల్పించారని, ప్రజా సమస్యలను తీర్చారని కొనియాడారు. అయితే ఇప్పుడు కార్పొరేషన్ అయినప్పటికీ కూడా ప్రజా సమస్యలను పట్టించుకునే వారు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. డివిజన్ల వారీగా కార్పొరేటర్లు ఉన్నప్పటికీ వారితో చెప్పుకున్న కూడా సమస్యలు పరిష్కారం కావట్లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. ఎందుకంటే కార్పొరేటర్లు సమస్యలు పరిష్కరించాలన్నా కూడా వారికి కనీస నిధులు కేటాయించట్లేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పేరుకే కార్పొరేషన్ చేసిందని మరి డివిజన్ల వారీగా తక్షణమే నిధులు కేటాయించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తే బాగుంటుందని వివరించారు. లేదంటే రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, 39 వ డివిజన్ కార్పొరేటర్ గోవాడ గుణచరిత్, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, బి ఆర్ ఎస్ పార్టీ పాత పాల్వంచ ఇన్చార్జ్ ముత్యాల ప్రవీణ్, కుంచెర్ల రామకృష్ణ , బి ఆర్ ఎస్ వి పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్, హర్షవర్ధన్, పత్తిపాటి శీను, రంజిత్, చింతలచెరువు దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, యాదయ్య, వాసుమల్ల గౌతం, డి ఆర్ కె, కుంపటి శివ, కంచర్ల రామారావు, అనంత్, కిలారు చిన్న, వెట్టికోట సుధాకర్, తెలంగాణ సురేష్, మరియు, బండి అచ్చమ్మ, విజయ, లక్ష్మి, కృష్ణవేణి, సావిత్రి, జోష్ణ, మరియు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.